## ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద 42మందికి చెక్కులు పంపిణీ : మంత్రి బిసి.జనార్దనరెడ్డి



**నంద్యాల, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి**

వివిధ అనారోగ్యసమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి ఆర్థికస్థోమత లేని 42మందికి శనివారం బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రూ.25,31,408 విలువగల చెక్కులను రాష్ట్రరోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలికసదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ద నరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తుందన్నారు. చెక్కుల పంపిణీ సందర్భంగా సాయం అందుకున్న రోగుల పరిస్థితిని మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చెక్కులు స్వీకరించిన బాధితులు మంత్రి బిసి.జనార్దనరెడ్డికి, రాష్ట్రముఖ్యమంత్రి, కూటమి ప్రభు త్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## అన్నివర్గాలకు బాసటగా తల్లికి వందనం

- గతంలో కంటె 54శాతం మైనార్టీలు అధికంగా లబ్ది
- 4.81లక్షల మంది మైనార్టీ విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.718.95కోట్లు
- రాష్ట్రన్యాయమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్

**నంద్యాల, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి**

అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో బాగంగా తల్లికి వందనం పథకం మైనార్టీ కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలిచిందని రాష్ట్రన్యాయమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ అన్నారు. ఆయన శనివారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో తల్లికి వందనం పథకంలో మైనార్టీలు పొందిన లబ్ది వివరాలను తెలియజేశారు. గత ప్రభుత్వం కంటె 54శాతం అధికంగా మైనార్టీలు లబ్దిపొందారన్నారు. రాష్ట్రంలో 4.81లక్షల మంది మైనార్టీ విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.718.95కోట్లు తల్లికి వందనం పథకం క్రింద జమ అయిందన్నారు. గత ప్రభుత్వం 2023-24లో కేవలం 3.12లక్షల మంది విద్యార్థులకు రూ.468కోట్లు మాత్రమే ఇవ్వగా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం 54 శాతం అదనంగా 1.69లక్షల మంది విద్యార్థులకు రూ.250.94కోట్లు జమచేసిందన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 66414మంది బిసి, ఈ ముస్లింల విభాగంలో 4,01, 825 మందికి, క్రిష్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 12,761మందికి మొత్తం రూ.4.81లక్షల మందికి కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా మైనార్టీల కుటుంబాలకు లబ్ది చేకూర్చడం ఎంతో ఆనం దంగా ఉందన్నారు. మైనార్టీల తరవున మంత్రి ఫరూక్ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడుకు ధన్యవా దాలు తెలియజేశారు.



## ప్రైవేటు విద్యాసంస్థల్లో యధేచ్ఛగా..దోపిడీ..!

- అదుపుతప్పుతున్న ప్రభుత్వ అజమాయిషి
- ప్రైవేటు యాజమాన్యాలదే ఫీజు నిర్ణయం
- అందరికీ మామూల్లే ఎవరు నోరు మెదపరు
- క్వాలిఫైడ్ టీచర్లు లేకపోయినా అన్నింటా మెరిట్
- సౌకర్యాలుండవు-నిబంధనలు పాటించరు



**కర్నూలు, ప్రభాతవార్త ప్రతినిధి :**

దేశంలో ప్రతి ఉత్పత్తికి ఎంఆర్‌పి నిర్ణయించి మార్కెట్ చేసుకునే స్వేచ్ఛ ఉంది. బహిరంగ మార్కెట్‌లో బహుళజాతికంపెనీలు, కార్పెట్ సంస్థలు ఇష్టానుసారంగా ధరలు నిర్ణయిస్తున్నాయి. తాము చెప్పిందే వేదం. తమ నిర్ణయమే ఫైనల్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అది విద్య, వైద్యం, తదితర రంగాల్లో రాజ్యమేలుతున్నాయి. ఎండనక, వాననక ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనిష్టధర నిర్ణయించే హక్కురైతులకు లేకుండ పోయింది. రైతుల కష్టార్జితాన్ని కార్పొరేట్ కంపెనీలు, దళారులు నిలువునా దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వాలు మద్దతు ధర ప్రకటిస్తున్నప్పటికీ అవి పక్కాగా అమలవుతున్న దాఖలాలు లేవు. అయితే ప్రైవేట్ సంస్థలకు ధరలు నిర్ణయించుకునేందుకు పూర్తిగా స్వేచ్ఛ ఉంది.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కలిపి దాదాపు 6వేల ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. 300కు పైగా కళాశాలలు వెలిశాయి. జిల్లాకేంద్రాలు కర్నూలు, నంద్యాలతో పాటు ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ, డోన్, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు పట్టణాలతోపాటు నియోజకవర్గ కేంద్రాలు, మండల గ్రామీణ ప్రాంతాల్లో ఇబ్బడి ముబ్బడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు విస్తరిస్తున్నాయి. మూడు పువ్వులు ఆరు కాయలుగా ప్రైవేట్ విద్యాసంస్థలు వర్ధిల్లుతు న్నాయి. విద్య లాభసాటి వ్యాపారంగా మారడంతో నిలువు దోపిడీ జరుగుతున్నది. కర్నూలు నగరానికి చెందిన ఒక ప్రముఖ విద్యాసంస్థకు చెందిన ఎసి క్యాంపస్‌లో ఎల్‌కెజి విద్యార్థులకు ఏడాదికి ఏకంగా రూ.లక్ష వసూలు చేస్తున్నట్లు సమాచారం. దీన్ని బట్టి పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో స్పష్టమవుతుంది. 1 నుంచి 10వ తరగతి వరకు లక్షల్లో ఖర్చయ్యే పరిస్థితులు ఉన్నాయి. తమ పిల్లల భవిషత్తు కోసం తల్లిదండ్రులు కాయకష్టం చేసి అప్పులు చేసి ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చదివించేందుకు మొగ్గు చూపుతు నా న్నరు. ఫీజులతో పాటు యూనిఫాం, పుస్తకాలు, టైలు, బూట్లు,తదితర స్టేషనరీ వస్తువులన్నింటిని ఆయా విద్యాసంస్థల్లోనే కొనుగోలు చేయాలి. ఆయా సంస్థల ఆవరణం లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి దోచుకుంటున్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదవాలంటే ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రైవేట్ సంస్థల్లో పేద విద్యార్థులకు సుమారు 30శాతం ఉచిత విద్యనందించేందుకు ఫ్రీ సీట్లు కేటాయించాలనే నిబంధన ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదు. ఇంతటి దారుణం జరుగుతున్నా ప్రభుత్వాలు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నాయి. అసలు ప్రభుత్వ అజమాయిషీ లేకుండ పోతున్నది. ఫీజు నిర్ణయించుకుని వసూలు చేసుకునే అధికారం ప్రైవేటు యాజమాన్యాలకు వదిలేశారు. మండలస్థాయి విద్యాధికారుల నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల వరకు ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు వెలువెతుతున్నాయి.


• వివరాలు 2లో


## మధుసూదన్ బాబుకు కన్నీటి వీడ్కోలు..!



**నందికొట్కూరు టౌన్, జూన్ 14, ప్రభాతవార్త :**

నందికొట్కూరు నియోజవర్గం మిడుతూరు మండల వార్త విలేఖరి మధుసూదన్ బాబుకు శనివారం వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు నియోజకవర్గంలోని ఆయా మండలాల విలేకరులు ప్రభుత్వ శాఖల అధికారులు కన్నీటి వీడ్కోలు పలికారు. గత 25 సంవత్సరాలుగా మధుసూదన్ బాబు మిడుతూరు మండల వార్తా విలేకరిగా పనిచేస్తూ తనదైన శైలిలోలో వార్తలు రాస్తూ గుర్తింపు పొందాడు. అనారోగ్య కారణంతో మధుసూదన్ బాబు మృతి చెందాడనే విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, మిత్రులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి కుటుంబీకులను ఓదార్చారు. నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తో పాటు సన్నిహితులు, మిత్రులు, నాయకులు, విలేకరులు, సర్పంచులు, ఎంపీటీసీలు మధుసూదన్ బాబు కుటుంబాన్ని పరామర్శించారు.



## పిల్లల భవిష్యత్తును రచించే బ్రహ్మ..నాన్న..!

- కనిపించే దైవత్వం..అభ్యున్నతికి నిరంతరం పోరాటం..
- నీ మనసెంత గొప్పదో నాన్న..నాన్నకు ప్రేమతో..
- పిల్లల కోసం కష్టాన్ని ఇష్టంగా చేసే వ్యక్తి నాన్న..
- నేడు ఫాదర్స్ డే (పితృదినోత్సవం)..

"అమ్మ..
ప్రపంచానికి నిన్ను
పరిచయం చేస్తుంది..
"నాన్న..
ప్రపంచాన్నీ నీకు
పరిచయం చేస్తాడు..
జీవితం అమ్మది..
జీవనం నాన్నది..



"కళ్లల్లో ఆత్మవిశ్వాసం.. కొండంత భరోసా.. ప్రేమతత్వం.. స్నేహభావం అన్నీ సమపాళ్లల్లో కలిసి ఉండే మూర్తి మత్వానికి ప్రతీక నాన్న.. కుటుంబమంతటికీ తానున్నానని అభయమిచ్చే విష్ణుమూర్తిలా.. కష్టాల గరళాన్ని కడుపులోదాచుకునే శివునిలా.. బిడ్డల అభీష్టం మేరకు వారి వారి భవిష్యత్తును రచించే బ్రహ్మలా.. అన్ని కలగలిపి త్రిమూర్తులతత్వాన్ని తనలో ఇముడ్చుకున్న కనిపించే దైవం నాన్న..జీవితాన్నిచ్చిన అమ్మతో పాటు..జీవనాన్ని నేర్పిన నాన్ననూ గౌరవించుకోవాలి.. ప్రపంచాన్ని మనకు పరిచయం చేసిన నాన్నను సదా గుర్తుంచుకోవాలి.. తన సంతానం ఎదుగుదల, అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడే నాన్న కష్టాలను చూడాలి..చేయి పట్టుకుని అడుగులు వేయించే సమయమైనా.. బడికి తీసుకెళ్లే వేళయినా.. పక్కనుండే నాన్నే ధైర్యం..అమ్మ ప్రేమను చూస్తాం. నాన్న ప్రేమను మనసు లోతుల్లోంచి చూడాలి.. అమ్మ అభిమానాన్ని చూడగలం.. నాన్న అభిమానాన్ని అంతర్లీనంగా చూడాలి.. కుటుంబం కోసం కష్టాన్ని ఇష్టంగా మార్చుకుని.. పిల్లల సంతోషంలోనే తన సంతోషాన్ని వెతుక్కునే నిస్వార్థపరుడు నాన్న.. మనకు వసతులు, సౌకర్యాలు, విలాసాలు అందించేందుకు పడే తపనను తనలో దాచుకునే వ్యక్తి నాన్న.. తను సాధించలేనిది.. మీరు సాధించేలా ప్రోత్సహించే గొప్ప ధైర్యం నాన్న"..అలాంటి నాన్న సేవలను గుర్తు చేసుకోవడం కోసమే నేడు "ప్రపంచ తండ్రుల దినోత్సవం"..ఫాదర్స్ డే..

**కోసిగి, జూన్ 14, ప్రభాతవార్త :** కుటుంబంలో తల్లిదండ్రుల పాత్ర వేర్వేరుగా ఉండదు.. ఒకప్పుడు అమ్మ అంటే పిల్లల పోషణ, నాన్న అంటే బరువు బాధ్యత పని అనుకునే వారు.. ప్రస్తుతం ఇంటి వంట పనుల నుంచి ఆఫీసు పనుల వరకు ఇరువురుపంచు కోవడం సర్వ సాధారణమైంది. పిల్లల ఎదుగుదల విషయంలో తండ్రులు మాత్రం ఎక్కువ ఆలోచ నలో పడుతు న్నారు.. తమ బిడ్డలకు కావాల్సిన ప్రతి పనిని చేసి పెడుతూ ఉద్యోగాలు వచ్చే వరకు మార్గ దర్శిగా నిలుస్తు న్నారు.. ఇంట్లో కాలక్షేపానికి చదివే పుస్తకాల నుంచి పిల్లల వ్యక్తిగత అభివృద్ధి కోసం ఫ్రెండ్‌గా, ఉపాధ్యాయుడిగా, గైడ్‌గా తండ్రి అన్ని పాత్రలు పోషిస్తున్నారు..

**తండ్రి పాత్ర కీలకం:**
గురువుగా తండ్రి స్థానం మొదటిది..


• వివరాలు 2లో


## జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం..



**: పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్..**

**కర్నూలు, హాస్పటల్ జూన్ 14 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జిల్లా కు పరిశ్రమలు తీసుకుని రావడానికి, విధ్యాభివృద్ధికి చాలా కృషి చేస్తున్నదని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.శనివారం ఉదయం కర్నూలు పట్టణ ఉస్మానియా కాలేజీ ఆవరణలో నిర్మించిన రాష్ట్రీయ ఉచ్చతర శిక్ష అభియాన్ ( రూసా ) ఆధ్వర్యంలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ. భరత్. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు ,మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... ఉస్మానియా కళాశాల పూర్వపు విద్యార్థి అయిన నేను రాష్ట్ర మంత్రిగా రూసా నిర్మించిన అదనపు తరగతుల భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాలలోని సిబ్బంది అందరితోనూ నాకు పరిచయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న వారిలో చాలామంది విదేశాల్లో స్థిరపడ్డారని , రాజకీయాల్లో కూడా బాగానే రాణిస్తున్నారని తెలిపారు. ఈ కళాశాలలో మంచి అనుభవం ఉన్న సిబ్బంది ఉన్నారని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజును ఉద్దేశించి లెక్చరర్ గా అనుభవం ఉన్న మీరు ఈ కాలేజీ విద్యార్థులకు లెక్చరర్ గా మరియు మెంబర్ అఫ్ పార్లమెంట్ గా ఉన్న మీ అనుభవాన్ని విద్యార్థులతో పంచుకోవాలని మంత్రి కోరారు .2018 వ సంవత్సరం లో మొదలుపెట్టిన ఈ భవనాలను రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కాలంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణ పనులని కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు .గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగలేదని తెలియజేశారు. జిల్లాలో పరిశ్రమలను తీసుకుని వచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మంత్రిగా నేను తీసుకుంటున్నానని , కావున విద్యార్థులు మీరు చదివిన , చదువుతున్న డిగ్రీలతో పాటు అదనంగా ఉద్యోగం సాధించటానికి అవసరమైన విజ్ఞానాన్ని సమపార్జించు కోవాలని కోరారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థుల సంక్షేమం కొరకు చాలా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలు నిర్ణయాలు తీసుకుంటూ ఉండదని తెలిపారు.స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కళాశాలలో వాకింగ్ ట్రాక్ నిర్మించే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. కర్నూలు పాతబస్తీలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని కావున స్థానిక ప్రజలు రోడ్లు వెడల్పు చేయటానికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రూసా నిధులతో అదనపు తరగతుల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కర్నూలు పర్యటనకు వచ్చినప్పుడు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ స్థలాలను చూపించి వాటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే చర్యలు తీసుకోవాలని కోరామని తెలియజేశారు. ఉస్మానియా కాలేజీ తో నాకు చాలా అనుబంధం ఉన్నదని ఎంపీ తెలుపుతూ తాను 1994 96 సంవత్సరాల లో ఎంఎస్సీ, బీఈడీ పరీక్షలు ఈ కళాశాలలోనే రాయడం జరిగిందని తెలియజేశారు .ఈ కళాశాల విద్యార్థి ఆయన మంత్రి భరత్ ఈ కళాశాల లో అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కాలేజీ లో వాకింగ్ ట్రాక్ కు చర్యలు తీసుకుంటామని అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమాలు చేపడతామని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్లు మాట్లాడుతూ... 1992 బ్యాచ్ ఉస్మానియా కాలేజీ విద్యార్థి అయిన టీజీ భరత్ మంత్రిగా కళాశాలకు రావడం అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మరియు ఎంపీ బస్తిపాటి నాగరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు , మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ముజామిల్, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీమతి ఆజ్రా జావేద్, రూస ఇంచార్జ్ డాక్టర్ ఎస్. గజని, కార్పొరేటర్ పరమేష్ , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఏండ్లు గడుస్తున్నా బిసి జూనియర్ కాలేజి ప్రారంబించబడదా..?

**శ్రీశైలంప్రాజెకు ట్, జూన్14,ప్రభాతవార్త**

ఏటికి ఏన్ని ఏండ్లు గడుస్తున్న శ్రీశైలం మండలం సుండిపెంటలో గల మహాత్మజ్యోతిభాపూలే బిసి సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజి ప్రారంబించబడదా...?అది ఏదురు చూపులకే నెలవైయినాదా...?ఇంకేన్నాళ్లు ఈ భవనాలు నిరుపయేగంగా విధ్యార్దులను వెక్కిరిస్తాయి...? అర్భాటంగా తరగతి గదులు,వసతి సముదాయం, బోజనశాల భవనాలు కోట్లాది రూపాలయలను వేచ్చించి టిడిపి ప్రభుత్వ హయంలో నిధులు వెచ్చించి నూతన భవనాలకు శ్రీకారం చుట్టి పూర్తి చేసారు.విధ్యార్దుల భవిష్యత్తును దృషి ట్లో ఉంచుకోని పూర్తి చేసినప్పటికి ప్రభుత్వం మారడంతో తరగతులు ప్రారంభానికే నోచుకోక నిర్లక్ష్యంకు గురిఅయ్యాయి.సుండిపెంటలో గల మహాత్మ జ్యోతిభాపూలే బిసి రెసిడేన్సియల్ స్కూలు(బ్యాయ్స్) ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విధ్యానభ్యసించేందుకు అవకాశం కల్పించింది అప్పటి దివంగతనేత ముఖ్యమంత్రి ఎన్.టి.రామరావు.వెనుకబడిన తరగతుల విధ్యభ్యసంకై ఏర్పాటు చేసిన స్కూలు నేటికి ఇంతితై ఓటుడింతై అన్నట్లుగా ఈ రెసిడేన్సియల్ స్కూలు విధ్యార్దులకు మంచి విధ్యబుద్దులు, క్రమశిక్షణ,ఆట,పాటలు,పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత శాతం,విధ్యార్దుల పట్ల అంకితభావంతో బోదించే ఉపాధ్యాయులు,స్కూలు అన్ని విధాలుగా ముందుండే విధంగా,పట్టుదల,అంకితభావంతో పర్యవేక్షిసూ త్త సరిచూసే ప్రధానాచార్యులు ఉండడం విధ్యార్దులకు ఓ వరంలాంటిదిగా మారింది అంటున్నారు విధ్యార్దులు.కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్దుల ఉత్తీర్ణత చూపుతుండడంతో ఈ స్కూలుపై మరింత





మక్కువ పెరిగింది విధ్యార్దులకు.ఇక్కడి విధ్యార్దులు మంచి మంచి పోటి పరిక్షలకు పోటి పడుతూ తాను చదువుకున్న పాఠశాల కీర్తిని ఘనంగా చాటిచెప్పుతున్నారు. ఇక్కడి పాఠశాలలో నూతన విధ్యార్దులు చదువు కునేందుకు సీట్లు దోరకడం ఓ అదృష్టం.ఇంతటి పలితాలను చూపిస్తున్న పాఠశాల విధ్యార్దులు పదవ తరగతి ముగిసిన వెంటనే జూనియర్ కాలేజి విధ్యను అభ్యసించేందుకు అవకాశం ప్రభుత్వ ఏర్పాటు చేసిన అది కాస్త అందని ద్రాక్ష పండులా మారింది.తాము చదువుకున్న పాఠశాల ఆవరణంలోనే ఆర్ట్స్ ఆండ్ సైన్స్ కోర్సులకు జూనియర్ కాలేజి వచ్చిందని సంబర పడ్డ విధ్యా ర్దుల అశా నిరాశగానే మిగిలిపోవడం దురదృష్ట కరం. కళ్లేదుట అన్ని హంగులతో జూనియర్ కాలేజి ఏర్పాటుగా ఉన్నా నేటికి అది అందుబాటులోకి రాకపోవడంతో పదవ తరగతి పూర్తి చేసుకున్న విధ్యార్దులు నిరాశతో చేసేది ఏమిలేక బయట ప్రాంతాలకు వెళ్లిపోవాల్సి పరిస్థితి నెలకొంది.వెనుకబడిన తరగతుల విధ్యార్దుల భవితవ్యం ముందుకు సాగేందుకు



అలస్యం అ వు తూ నే ఉంది.మహాత్మజో్యతిభాపూలే జూనియర్ కాలేజి వీలైనంత త్వరలోనే కూటమి ప్రభుత్వం చోరవచూపి ప్రారంభిస్తే అట్టడుగు వర్గాల విధ్యార్దులకు మేలు చేకూరే విధంగా ఉంటుంది.కార్పోరేట్ కాలేజిల్లో విధ్యనభ్య సించాలంటే ఎంతో వ్యయం వెచ్చించి ఉండాల్సి ఉంటుంది.ప్రభుత్వం సుండిపెంటలో నెలకొల్పిన మహాత్మజ్యోతిభాపూలే జూనియర్ కాలేజిని పేద విధ్యర్దులను దృష్టిలో ఉంచుకోని ప్రారంబించి ఇంటర్ మీడియట్ విధ్యను కూడా అందుబాటు లోకి తీసుకువస్తే బాగుటుందని విధ్యార్ధులు

## మాదిప్రజాప్రభుత్వం.. ప్రజాసంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రమంత్రి బిసి.జనార్ధనరెడ్డి

**నంద్యాల, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి**

అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ ప్రజాప్రభుత్వమని, ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రరోడ్లుభవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి అన్నారు. శనివారం బనగానపల్లెలో మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులతో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుత కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌లో భాగంగ ప్రతి హామీ అమలు చేస్తున్నదన్నారు. తల్లికి వందనం అరు హ్లైన వారందరికి కుటుంబంలో ఇస్తున్నామన్నారు. తల్లికివందనం పథకంపై తల్లులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గత జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో 42లక్షల మంది మాత్రమే లబ్ధిపొందగా నేడు సుమారు 67.27లక్షల మందికి తల్లికి వందనం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి బిసి కొనియాడారు. పెట్టుబడులశాఖ మంత్రిగా అంతర్జాతీయస్థాయి కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేలా ప్రత్యేక చొరవచూపుతామన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేస్తామన్నారు. పోలవరం-బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రి బిసి.జనార్ధనరెడ్డి తెలిపారు.



# పిల్లల భవిష్యత్తును రచించే బ్రహ్మ..నాన్న..!

**(మొదటి పేజీ తరువాయి ) :** తర్వాత మిగతా చదువు నేర్పిన గురువుతో పాటు ఇతరులది.. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర ఎంత ఉంటుందో తండ్రి పాత్ర కూడా అంతకంటే ఎక్కువగా ఉంటుంది.. ఎన్నో కష్టాలు పడి వారి అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తాడు తండ్రి.. పిల్లలు తప్పుదోవ పట్టకుండా ఎప్పటికప్పుడు సూచనలుచేస్తూ మంచి మార్గంలో పయణించేలా దారి చూపుతాడు.. పిల్లల భవిష్యత్తుకు తండ్రి పడే శ్రమ చెప్పలేనిది..రోజు మనకు కావల్సిన సౌకర్యాలు సమకూర్చేందుకు అను నిత్యం పరితపించేది తండ్రి..తన పిల్లల ఎదుగుదలనుతన విజయంగా భావించి గర్వపడే గొప్ప మనసున్న ఫాదర్స్ ఎందరో..అలాంటి తండ్రులు తమ పిల్లల్ని అపురూపంగా పెంచుతూ గొప్పగా భావించే వ్యక్తి నాన్నే అని చెప్పక తప్పదు.. నేటి తరంలో ప్రధానంగా ఆడపిల్లని తన అమ్మగా భావించి ఎంతో సుకుమారంగా పెంచుతాడు.. పాశ్చాత్య సంస్కృతి నుండి కాపాడుకుంటూభారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నాడు..గెలిచినప్పుడు పదిమందికి చెప్పుకునే వ్యక్తి ఓడినప్పుడు భుజాలపై తట్టి గెలుస్తావులే అని దగ్గరకు హత్తుకునేవ్యక్తి నాన్న ఒక్కరే.. లక్ష్యం వైపు దూసుకెళ్లే బాణం మనమైనా నాన్నలాంటి వారేలేకపోతే దాని ఫలితం శూన్యం.నాన్న పెంపకంలో కఠినత్వం ఉన్నా ఆ పెంపకానికి కారణం రేపటి మన భవిష్యత్తుకు ఆయన పడే తపన రేపటిమనకు నిలువుటద్దం నాన్న.. అలాంటి నాన్న దేవుడి కన్నా మిన్నా.. తన పల్లలను పెంచి పెద్ద చేయడం..కుటుంబానికి ఆర్థిక వనరులు సమకూర్చడం, పిల్లలకు నచ్చిన అభీష్టం మేరకువారిని ఆయా రంగాల్లో తీర్చిదిద్దడానికి తండ్రి నిరంతరం తపిస్తూనే ఉంటాడు..నిరంతరం పనిచేసే యంత్రంగా, ఆర్థికంగా ఎదగడానికి తన పిల్లలకు తండ్రిగానే కాకుండా మంచి స్నేహితునిగా భరోసానిస్తూ అనారోగ్య సమస్యఎదురైనప్పుడు, పిల్లలకు అన్ని తానై కొండంత ధైర్యాన్ని తండ్రి అందిస్తున్నాడు.. పిల్లలు పుట్టింది మొదలు వారినిపెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు నేర్పించి, ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నాలు చేసి వారికి పెళ్లీలు చేయడం, వారిసంతానానికి అండగా ఉండటం, ఇలా ఒక పెద్ద కుటుంబ వ్యవస్థ ఏర్పడటానికి నాన్న కీలక భూమిక వహిస్తున్నాడు..

**ఫాదర్స్ డే ఎలా వచ్చింది:-**

ప్రతి సంవత్సరం జూన్ నెల మూడో ఆదివారం ఫాదర్స్ డేగా ప్రపంచం అంతా జరుపుకుంటారు.. అమెరికాలోని పశ్చిమ వర్జీనియా మొనోన్ అనే పట్టణం బొగ్గు గనికి ప్రసిద్ధి.. ఈ గనిలో ఓ రోజు తీవ్రమైన పేలుడు సంభవించింది.ఆ సమయంలో గని కూలిపోయి ఆ ప్రమాదంలో 360మందికి పైగా చనిపోయారు.. వీరిలో అత్యధికంగా ఇటలీకి చెందిన వారే ఉన్నారు..దాదాపు వేయి మంది దాకా పిల్లలు తమ తండ్రులను కొల్పోయి అనాధలయ్యారు.. తండ్రులను కోల్పోయిన వారిలో ఒకరైన గ్రేస్ గోల్డెన్ క్లైంటన్ అనే ఆమె చనిపోయిన తండ్రులందరికీ సంతాపంగా 1908లో ప్రార్థనా సమావేశం నిర్వహించారు.. అప్పటి నుంచి ఇది ఫాదర్స్ డేగా గుర్తించడం జరిగినట్లు తెలుస్తోంది.. అయితే ఇది అంతగా ప్రచారం కాలేదు..దీంతో 2010లో సోనారా స్మార్ట్ డోడ్ అనే మహిళ తండ్రి ఓ సైనికుడుగా పనిచేసేవారు.. తన భార్య చనిపోవడంతో తన ఆరుగురు సంతానాన్ని పోషించారు.. దీన్ని గుర్తుగా కూడా ఆమె అప్పటి నుండి ఫాదర్స్ డేను ఘనంగా నిర్వహించారు.. దీంతో అప్పటి నఉండి ప్రతి సంవత్సరం జూన్ నెల మూడో ఆదివారం ఫాదర్స్ డేగా ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది..

**నేడు తండ్రికి ఇచ్చే స్థానం:-**

వృద్దాప్యంలో జరుగుతున్న అగౌరవం సమాజంలో మాయని మచ్చలా మారింది.. వృద్ద తండ్రి బాగోగులు చూడకుండవారిని అనాథ, వృద్ధశరణాలయాలకు పంపించే ప్రబుద్ధులు నేటి సమాజంలో ఎందరెందరో ఉన్నారు..ముఖ్యంగావిదేశాల్లో స్థిరపడిన కొడుకులు తమ తండ్రి, తల్లి బాగోగులు చూడకుండా, కనీసం విపరీత అనారోగ్య పరిస్థితుల్లోకూడా వారిని చూడటానికి రాకపోవడం, చనిపోతే దహన సంస్కారాలకు నోచుకోని దుర్మార్గ నైజంతో ఉన్నపరిస్థితులు నేటి సమాజంలో చోటు చేసుకుంటున్నాయి.. తిని, తినక ఎన్నెన్నో కష్టాలు అనుభవించి తమ పిల్లలను సమాజంలో గౌరవంగా బతికేలా, తమ సర్వసాన్ని ధారపోసిన తండ్రికి ఉన్న మహోన్నత స్థానాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని, వృద్ధాప్యంలో తండ్రిని, తల్లిని తమ కన్న బిడ్డల్లా చూసుకుంటూ వారి గౌరవ స్థానాన్ని పదిలంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి కొడుకు, కూతురుపై ఉందన్నది అక్షర సత్యం..

## ప్రైవేటు విద్యాసంస్థల్లో యధేచ్ఛగా..దోపిడీ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మామూళ్లు, ఎవరు నోరు మెదపరు అన్న చందంగా పరిస్థితులు ఉన్నాయి. కనీసం ప్రైవేటు విద్యాసంస్థల వైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. ఇటీవల ఢిల్లీ ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థల కట్టడికి ఫీజుల నియంత్రణ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపింది. దీంతో అక్కడి 1677 పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చర్యలు చేపట్టనుంది. ఇలాంటి చర్యల వల్ల ప్రైవేటు సంస్థల దోపిడికీ అడ్డుకట్ట పడనుంది. ఆ వైపున ఇక్కడి ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే మంచిదనే సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతుంది. ప్రైవేటు విద్యాసంస్థల్లో సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. సరైన టాయిలెట్లు, తాగునీటి సౌకర్యాలు కరువయ్యాయి. విద్యార్థుల మానసిక, శారీరక దృఢత్వానికి సహాయపడే క్రీడాప్రాంగణాలు లేని పాఠశాలలు అనేకం. నిబంధనలకు విరుద్దంగా భవననిర్మాణాలు ఉంటున్నాయి, నాలుగైదు అంతస్తులకు కూడ లిఫ్టు సౌకర్యాలు లేవు. దీంతో బహుళ అంతస్తు భవనాల్లోకి ఎక్కడం, దిగటానికి విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పట్టణ, మండల, గ్రామీణ స్థాయిలో అధికారులు భవన నిర్మాణాలకు అడ్డదిడ్డంగా అనుమతులు ఇస్తున్నారు. మామూళ్లకు మరగి అన్ని సజావుగా ఉన్నాయని ధృవీకరిస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ర్యాంకుల పంటలు పండిస్తున్నారు. అన్ని సౌకకర్యాలుండి అన్నింటా క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు బోధనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. అయితే ప్రైవేట్‌లో మాత్రం 1,2,3, వరుసగా పది ర్యాంకులు మావే అంటూ ప్రచారహోరెత్తిస్తున్నారు. ప్రకటనలు, టీవీ ఆర్భాలతో గందర గోలం సృష్టిస్తున్నారు. ర్యాంకుల మిస్టరీ ఏమిటో కాని అర్హులైన ఉపాధ్యాయులు లేని చోట చిదంబర రహస్యం ఏమిటో మరి.!

## రాష్ట్రస్థాయి అంధుల చెస్‌పోటీలు

- ప్రారంభించిన ఎన్ఎండి.ఫిరోజ్ - అంధులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి:డా.రామక్రిష్ణారెడ్డి
- అంధుల చెస్‌పోటీలు నిర్వహించడం ఇదే తొలిసారి:డా.రవిక్రిష్ణ




**నంద్యాల, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాలలోని జీవనజ్యోతి అంధులవసతి గృహ ప్రాంగణంలో శనివారం లూయీ బ్రెయిలీ అంధులసంక్షేమసంఘం ఆధ్వర్యంలో అంధులచెస్‌పోటీలు ప్రారంభమయ్యాయి. శని, ఆదివారాల్లో రాష్ట్రసంఘం ఆధ్వర్యంలో చెస్ ఫెడరేషన్ ఫర్ బ్లైండ్ నుబంధంగా రెండవ రాష్ట్రస్థాయి అంధుల చెస్‌పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి డా.రవిక్రిష్ణ అధ్యక్షత వహించారు. తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్, రామక్రిష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామక్రిష్ణారెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎన్ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3వేల నుంచి 6వేలకు పెంచిందన్నారు. డా.రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు క్రీడల్లో రాణించాలన్నారు. డా.రవిక్రిష్ణ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కల్నల్ ఫిలిప్, తెలుగుదేశంపార్టీ పట్టణ అధ్యక్షులు ఖలీల్, జీవనజ్యోతి పాఠశాల నిరా ్వహకులు వలిబాష, భవనాశినాగమహేష్, 38వ వార్డు టిడిపి ఇంచార్జి బుగ్గరాముడు, బిసిసెల్ రాష్ట్ర అధికారప్రతినిధి గోవిందునాయుడు, యాతం చంద్రమౌళీశ్వరరెడ్డి, జోజిరెడ్డి, మహేశ్వరరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు హరిసింహానాయుడు

- ఉత్తమసేవలకై రెండోసారి అవార్డు అందుకుంటున్న హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు హరిసింహానాయుడు...

**వెల్దుర్తి, జూన్14, ప్రభాతవార్త:**



వెల్దుర్తి మండలంలోనే కాకుండా జిల్లాలోని పలుచోట్ల నిరుపేదలను ఆదుకోవడం,విద్యార్థులను ప్రోత్సహించడం,మద్యం మానమని యువతకు పిలుపు నివ్వడం, రైతులను సన్మానించడం,ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న వెల్దుర్తికి చెందిన హెల్పింగ్‌హ్యాండ్స్ యూత్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడుకు అరుదైన గౌరవం దక్కింది.ప్రపంచ రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని జిల్లారెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్.కె.జి.గోవిందరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కర్నూలులో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌బాష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరిసింహానాయుడుకు జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం,మోమోంటోను అందజేశారు.ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ అవార్డు మిత్రులకు,తనకు సహాకరించిన వారికి అంకితం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రామానాయుడు,రెడ్‌క్రాస్‌సొసైటీ ట్రెజరర్ డాక్టర్.రఘునాథరెడ్డి,రెడ్‌క్రాస్‌సొసైటీ మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మండి మర్చంట్ కార్యవర్గం ఎంపిక



**కర్నూలు అర్బన్, జూన్ 14, ప్రభాతవార్త:** ది కర్నూలు కమిషన్ మండి మర్చంట్ అసోసియేషన్ సమావేశంలో కార్యవర్గాన్ని వారి కార్యాలయం నందు అసోసియేషన్ సభ్యులు అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీధర్‌రెడ్డి, ఎం శ్రీనివాసరెడ్డి ప్రెసిడెంట్ వైస్‌గా, ప్రెసిడెంట్ జూటూరు భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ ఇల్లూరు వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్‌గా కేఎంసి కేశవరెడ్డి, కే రామంద్రుడు, కే బుగ్గన, అసోసియేషన్ సెక్రెటరీగా కట్టా చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీగా గోపినాధ్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పల్లె అయ్యస్వామి, ఎస్ మురళి, కె భీమయ్యలు ట్రెజరర్ ఉప్పల రమణలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సభ్యులు తెలిపారు. నూతనంగా ఏర్పాటైనా కార్యవర్గ నాయకులు తమను ఎన్నుకున్నందుకు సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యాసంస్థల అధినేత రామచంద్రారెడ్డి మృతికి నేతల సంతాపం

- అంతిమయాత్రలో పాల్గొన్న డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి
- చివరిసారిగా పుల్యాల రామచంద్రారెడ్డికి కన్నీటి వీడ్కోలు



**పగిడ్యాల, జూన్ 14, ప్రభాతవార్త :** ప్రభుఖ విద్యాసంస్థల అధినేత పుల్యాల రామచంద్రారెడ్డి మృతికి రాజకీయపార్టీలకు అతీతంగా రాజకీయనాయకులు, విద్యాసంస్థల అధినేతలు శనివారం పగిడ్యాలలోని వారి స్వగృహంలో ఆయన పార్థివదేహానికి పూల మాలువేసి నివాళ్ళుఅర్పించి సంతాపం తెలి పారు. పుల్యాల రామచంద్రారెడ్డి అంతిమ యాత్రలో డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డి, ప్రముఖనేతలు బందుమిత్రులు పాల్గొన్నారు. మారుమూల ప్రాంతంలోని విద్యార్థినీ, విద్యార్థు ల విద్యాభివృద్ధి కోసం విద్యాసంస్థలకు శ్రీకారం చుట్టారు. నందికొట్కూరులో శ్రీనందిజూనియర్ కళాశాల, బషిరెడ్డి డిగ్రీకళాశాల 2002లో మిత్రబృందంతో స్థాపించారు. నిరుపేదల, మధ్యతరగతి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అదేవిధంగా కర్నూలులో ఆర్‌సి రెడ్డి డిగ్రీ మహిళా కళాశాలను స్థాపించి ఆశక్తిగల విద్యార్థినీల విద్యను ప్రోత్సహించారు. దాదాపు 25వేలమంది విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్యశించిన వారు ర్యాంకులు సాధించి రాష్ట్రచరిత్రలో విద్యాసంస్థలకు మంచి గుర్తింపు తేవడంలో కీలకపాత్రపోషించారు. మెడికల్, ఇంజనీరింగ్ ర్యాంకులు సాధించి మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నతస్థాయిలో ఉన్నారనీ, విద్యాసంస్థల పురోభివృద్ధికి తమకు తండ్రి, అన్నలా అప్పుడులాగా తమను వెన్నంటి నడిపించారని శ్రీనందిజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, రమేష్‌రెడ్డి దగ్గస్వరంతో తెలిపారు. ఆయన మృతి విద్యాసంస్థలకు తరనిలోటని శ్రీనందిజూనియర్ కళాశాల, బషిరెడ్డి డిగ్రీకళాశాల, ఆర్‌సిరెడ్డి డిగ్రీమహిళా కళాశాల మిత్రబృందం తెలిపారు. ఆయనతో కలిసి పనిచేసిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఎవరి పలకరించినా మంచితనానికి మారుపేరనీ, తమకు తోచిన సహాయం అందించేవారనీ తెలిపారు. ఎంతోమంది విద్యార్థుల, విద్యార్థినీల జీవితాలను తీర్చిదిద్దారు. అయితే రామచంద్రారెడ్డి తమ పిల్లలు విద్యావంతులుగా తీర్చిదిద్ది వారి కాళ్లమీద నిలబెట్టి మంచి భవిషత్తును చూడకుండానే అకస్మికంగా కుటుంబానికి దూరం కావడం చాలా బాధకరమని



ఆయన భావమర్థి పోచా సతీష్‌రెడ్డి విదారం వ్యక్తం చేశారు. గ్రామంలోని విద్యార్థులకు ఫీజులవిషయంలో ఎంతో సహకరించారనీ వారి సహాయసహకారంతో తమ పిల్లలు ఎంతో ప్రయోజకులు అయ్యారనీ అయితే ఆయన మృతి కలిచివేసిందని పలువురు తెలిపారు. ఏపి బీసి వేల్ఫేర్ జాయింట్‌డైరెక్టర్ రాయపు శ్రీధరెడ్డి, ఎంఎల్‌సి గిత్త జయసూర్య, నందికొట్కూరు మున్సిపల్ చైర్మెన్ దాసి సుధాకరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం.నాగేశ్వరావు, రాయలసీమ యూనివర్సిటీ ప్రైవేటు డిగ్రీకళాశాల అసోసియేషన్ అధ్యక్షుడు తుగ్గలి వెంకటరెడ్డి, కర్నూలు పులయ్య ఇంజినీరింగ్ కళాశాల అధినేత మోహన్, సివిరామన్ విద్యాసంస్థల అధినేత చంద్ర, నారాయణ విద్యాసంస్థల ఎఓ గోవర్ధన్, మోషన్ విద్యాసంస్థల అధినేత విజయశేఖర్ మాజీ ప్రభుత్వ పీపి, మాజీ కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మిదేవి, మహబూబ్‌భాష, శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల జిల్లా మాజీ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, మాజీ మార్కెటు యార్డు వైస్ చైర్మెన్ రమేష్‌నాయుడు, మాజీ డైరెక్టర్ ఉస్మాన్‌భాష, రామచంద్రారెడ్డి పార్థివదేహాన్ని సందర్శించారు.నివాళ్ళుఅర్పించి మృతికి సంతాపంతోపాటు ప్రగాఢసానుభూతి తెలిపారు. రామచంద్రారెడ్డి అంతిమయాత్రలో జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, జెడ్పీటిసి పుల్యాల దివ్య, మండల ఉపాధ్యక్షురురాలు పల్లె అరుణమ్మ, శ్రీనందిజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, శ్లోక కరస్పాండెంటు శ్రీధర్‌రెడ్డి, బషిరెడ్డి డిగ్రీ కళాశాల అధినేతలు సత్యనారాయణ, శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటిసి పోచా జగదీశ్వరెడ్డి, మండల ఉపాధ్యాక్షురాలు పల్లె అరణమ్మ, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, బొగ్గుల దామోదరెడ్డి, పుల్యాల రాజశేఖరెడ్డి, పుల్యాల వాసురెడ్డి, బాబురెడ్డి, బన్నూరు రాజశేఖరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, భూషిరెడ్డి, నాగేశనారెడ్డి, పెరుమాల సుధాకర్, కుటుంబసభ్యులు ,బంధుమిత్రులు, రాజకీయపార్టీలకు, కులమతాలకు అతీతంగా పాల్గొని పుల్యాల రామచంద్రారెడ్డికి చివరిసారిగా కన్నీటివీడ్కోలు పలికారు.

## సంక్షేమ పథకాలు అమలు చేయడంలో టిడిపి చరిత్ర సృష్టించింది.

: టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి అనంతపురం జిల్లా గుంతకల్ మైనార్టీ అబ్జర్వర్. జీఎండి షేక్ బాబా ఫక్రుద్దీన్ అలియాస్ గడ్డా ఫక్రుద్దీన్.

**ఆదోని జూన్ 14 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలు అమలు చేయడంలో టిడిపి పెట్టింది పేరు అని రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ తెలిపారు ఆనాడు అన్న ఎన్టీఆర్ కిలో రెండు రూపాయలు బియ్యంతో సంక్షేమ పథకం తో చరిత్ర సృష్టిస్తే ఈసారి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తల్లికి వందనం అనే సంక్షేమ పథకాన్ని అమలు చేసి నారా చంద్రబాబు నాయుడు చరిత్ర సృష్టించారు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అనే సంక్షేమ పథకాన్ని అమలు చేసి చూపించారు ఆనాడు జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో వేసినా అమ్మ ఒడి ఈరోజు కూటమి ప్రభుత్వం ఒకే సంవత్సరంలో తల్లికి వందనం వేసి చూపించారు ఈరోజు తల్లుల కళ్ళల్లో ఆనందాన్ని కూటమి ప్రభుత్వం చూడగలిగింది పిల్లల్ని చదివిస్తే ఈ రాష్ట్రానికి అతిపెద్ద సంపద వారేనని నమ్మి ఆచరణలో పెట్టి చూపిస్తున్నారు మన సీఎం చంద్రబాబు నాయుడు, ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే బులుగు బ్యాచ్ కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతుంది, కడుపు మంటతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు..2000 రూపాయలు లోకేష్ బాబు జేబులోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు గత ప్రభుత్వం వైసీపీ పాలనలో 13000 ఇచ్చారు అంటే 2000 జగన్ జేబులోకి పోయినాయా? లేదంటే తాడేపల్లి ప్యాలెస్సుకుపోయినాయని?సందర్భంగా గడ్డా ఫక్రుద్దీన్ ప్రశ్నించారు? గత ప్రభుత్వం జగన్ పాలనలో 47 లక్షల మందికి ఇస్తే చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం 67 లక్షల మందికి ఈ పథకం లబ్ధి చేకూరింది అయితే గత ప్రభుత్వంలో కుటుంబంలో ఇద్దరు పిల్లలుంటే ఇద్దరు పిల్లలకి అమ్మఒడిఅమలు చేస్తానని చెప్పి కుటుంబంలో ఒక్కరికే అమ్మ ఒడి అమలు చేసి మధ్య తరగతి కుటుంబాలను మోసం చేసిన ఘనత జగన్ కి దక్కుతుంది అయితే కూటమి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధిని చూసి జగన్ మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేయడం జగన్ దిగజారుడు రాజకీయానికి నిదర్శమని ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని కొనియాడారు

## డిసిఎంఎస్ చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవానికి మంత్రికి ఆహ్వానం



**నంద్యాల, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి కర్నూలు జిల్లా మార్కెటింగ్ సొసైటీ డిసిఎంఎస్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న రాష్ట్రబిసి సంఘనాయకులు నాగేశ్వరరావుయాదవ్ శనివారం ప్రమాణస్వీకారానికి రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్‌ను ఆహ్వానించారు. ఈ ప్రమాణస్వీకారోత్సవంలో ఎంఎల్ఏలు, ఎంపిలు, ప్రజాప్రతి నిధులు, కూటమినాయకులు, తెలుగుదేశం శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొననున్నారు.

## తల్లికి వందనంలో కోత విధించడం సిగ్గుచేటు

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగప్ప




**ఆదోనిలీగల్, జూన్14, ప్రభాతవార్త;** ఎన్నికల సమయంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా రూ.15 వేలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు అభివృద్ధి పేరుతో రూ.2 వేలు కోత పెట్టడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగప్ప, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ ప్రభుత్వం ఇచ్చే రూ.15 వేలు విద్యార్థుల విద్యకు కొంతో గొప్పో ఉపయోగ పడతాయన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఫీజులు కట్టడానికి దోహదపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి తల్లి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పి ఆ సంతోషం అరక్షణం కూడా ఉండనివ్వకుండా షరతులు విధించడం ఏమిటని ప్రశ్నించారు. కుటుంబ ఆదాయం గ్రామాల్లో రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలు లోపు ఉండాలని, రేషన్ కార్డు ఉండాలని, ఫ్యామిలీకి మూడు ఎకరాల్లోపు మాగా లేదా 10 ఎకరాల్లోపు పొడి భూమి లేదా, రెండు కలిపి పది ఎకరాల్లోపు ఉండాలని, ట్యాక్సీ, ట్రాక్టర్, ఆటో సహా ఎలాంటి ఫోర్ వీలర్స్ ఉండకూడదని షరతులు విధించిందన్నారు. షరతులు లేకుండా పేద విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకం అమలయ్యేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఉత్తేజ్, సంజయ్, లోకేష్, రాజు పాల్గొన్నారు.

## రక్తదానం అన్ని దానంల కంటే గొప్పది




**గోనెగండ్ల, జూన్,14, ప్రభాతవార్త :** అన్ని దానంలో కంటే రక్త దానం గొప్పదని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు,రాష్ట్ర ఆర్ఎంపీల సంఘం నాయకులు ఉస్మాన్,కృష్ణకుమారన్ అన్నారు. శనివారం ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా కర్నూలులో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాల ద్వార ప్రజలకు సేవ చేసిన వారిని గుర్తించి అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామీణా ప్రాంతాలలో రక్త దాన శిబిరాలను ఏర్పాటు ప్రజలకు సేవ చేసిన గోనెగండ్ల ఉస్మాన్,కృష్ణకుమార్ ను ఇండియన్ రెడ్ క్రాస్ స ంస్థ గుర్తించి అందుకు గాను శనివారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా,ఉస్మాన్,కృష్ణకుమార్‌కు అవార్డు,ప్రశంశాపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉస్మాన్,కృష్ణకుమార్ మాట్లాడుతూ అత్యవసర పరస్థితులలో ఉన్నవానికి రక్తం కొరత లేకుండా చూడడం స్వచ్ఛంధ సేవా కార్యక్రమాల ద్వార ప్రజలకు సేవ చేసినందుకు గుర్తించి వచ్చిందని తెలిపారు.ఆ అవార్డు తనకు బాధ్యతను పెంచిందన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా యోగా ప్రదర్శనలు




**వెల్దుర్తి, జూన్14, ప్రభాతవార్త:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా గుర్తించిన అన్ని వేదికల్లో ఈనెల14 యోగాప్రదర్శనలు నిర్వహించాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష శుక్రవారం టెలికాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించారు. జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో మండల అధికారులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది,పొదుపులక్ష్మీగ్రూపు మహిళలు, అంగన్‌వాడీటీచర్లు, ఆశా,ఆరోగ్యకార్యకర్తలు, యోగా శిక్షకులు, యోగాప్రోత్సాహికులు ఆయా వేదికలపై శనివారం యోగాప్రదర్శనలు చేశారు.వెల్దుర్తి పట్టణం లోని బాలుర,బాలికల ఉన్నతపాఠశాలలో,ౌ్ౖంతుసేవాకేంద్రం, సచివాలయం-1లో, ధ్యానకేంద్రంలో,ౌకజిబివిలో ఎంపిడిఓ సుహాసినమ్మ,ఇతర శాఖల అధికారులు యోగ కార్యక్రమాలు చేశారు.యోగతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు.మండలంలోని రామళ్లకోటలో మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మతో పాటు ఇతర శాఖల అధికారులు యోగాప్రదర్శనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుహాసినమ్మ,తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,డిటి ధనుంజయరెడ్డి,ఇఓఆర్డీ రవికిశోర్,ఏఓ అక్బర్‌బాష,పిఆర్ ఏఇ మల్లికార్జున,ఆర్‌డబ్ల్యూయస్ ఏఇ మునెయ్య,ఏపిఓ లక్ష్మన్న,ఏపిఎం అనురాధ.ఏఓ లలిత,సీనియర్‌అసిస్టెంట్ ఉమైర్‌బాష,వెల్దుర్తి గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి గురుస్వామి,కార్యాలయ సిబ్బంది నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో మెరిసిన విద్యార్థిని...

- విద్యార్థినిని అభినందించిన తల్లిదండ్రులు, బంధువులు
- పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం ; నీట్ విద్యార్థిని రేచల్ విక్లిఫ్



**ఆదోనిలీగల్, జూన్14, ప్రభాతవార్త;** ఆదోని పట్టణానికి చెందిన జొనాథన్ విక్లిఫ్, సంధ్యారాణి దంపతుల కుమార్తె రేచల్ విక్లిఫ్ శనివారం విడుదలైన నీట్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చాటింది. నీట్‌లో ఆల్ ఇండియాలో 7178 ర్యాంకు, ఓసీ కేటగిరిలో 3355 ర్యాంకు (మార్కులు 564/720) సాధించింది. ఈ మేరకు విద్యార్థినిని తల్లిదండ్రులు, బంధువులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని రేచల్ విక్లిఫ్ మాట్లాడుతూ తాను పదో తరగతి పట్టణంలోని మిల్టన్ గ్రామర్ పాఠశాలలో చదివానని, ఇంటర్మీడియెట్ అక్షరశ్రీ కళాశాలలో చదివి 981 మార్కులు సాధించడం జరిగిందన్నారు. మొదటి ప్రయత్నంలోనే నీట్ రాసినా మంచి ర్యాంకు రాలేదన్నారు. గతేడాది విజయవాడలోని ప్రయివేట్ కళాశాలలో నీట్ కోసం లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకోవడం జరిగిందన్నారు. శనివారం వెలువడిన నీట్ ఫలితాల్లో 564 మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంకు 7178 సాధించడం జరిగిందన్నారు. మెడికల్ ఉన్నత విద్య అభ్యసించి, పేదలకు ఉచితంగా వైద్యం అందించాలన్నదే తన లక్ష్యమని విద్యార్థిని రేచల్ విక్లిఫ్ తెలిపింది.

## ఆలయాల్లో చోరీలు అరికట్టేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి

-శిరువెళ్ల సిఐ దస్తగిరిబాబు



**రుద్రవరం, జూన్ 14, ప్రభాతవార్త:** ఆలయాల్లో చోరీలను అరికట్టేందుకు నిర్వాహకులు, ఆలయకమిటీలు పోలీసులకు సహకరించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శిరువెళ్ల సిఐ దస్తగిరిబాబు సూచించారు. శనివారం దొంగతనాలు అరికట్టే అంశంపై అందరిని అప్రమత్తం చేస్తూ మండలంలోని పలుదేవాలయాలను పరిశీలించారు. అలాగే మండలకేంద్రమైన రుద్రవరంలోని అమ్మవారిశాలలో సిసికెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతకు సంబంధించి సూచనలు అందించారు. అనంతరం సిఐ దస్తగిరిబాబు మాట్లాడుతూ రుద్రవరంలోని ప్రధాన ఆలయాలైన వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం, వాసాపురం దేవస్థానం, దొర్నిపరసింహస్వామి ఆలయం, గుట్టకొండ ఆలయాల్లో భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆలయాల్లోని విలువైన వస్తువులను తప్పనిసరిగా సేఫ్ లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. హుండీలలోని నగదును ఎప్పటికప్పుడు తీసి వేయాలన్నారు. ప్రతి దేవాలయంలో సిసికెమెరాలు ఏర్పాటుచేసుకోవడంతో పాటు వాచ్‌మెన్‌లను నియమించుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ సూచించారు. ఆయన వెంట ఎఎస్ఐ రాంభూపాల్‌రెడ్డి, కానిస్టేబుల్ వీరాంజనేయులు, ఆయా ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

:ఎఐటీయుసి జిల్లా అధ్యక్షులు మునెప్ప

**కర్నూలు, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ జూలై9న నిర్వహించే సార్వత్రికసమ్మెనను విజయవంతం చేయాలని ఎఐటిఇయుసి జిల్లా అధ్యక్షులు మునెప్ప పిలుపునిచ్చారు. ఆయన శనివారం మాట్లాడుతూ 44 కార్మికచట్టాలను కేంద్రప్రభుత్వం రద్దుచేసిందన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగులేబర్ కోడ్‌ల వల్ల యూనియన్ ఏర్పాటుచేసుకోవాలంటే వందమందికి పైగా సభ్యులుండాలన్నారు. సమస్యలు పరిష్కరించుకోవాలన్న, జీతాలు పెంచమని అడగాలన్న నెలరోజుల ముందు సమ్మెనోటీసు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కేంద్రప్రభుత్వ విధానాలపై బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఉద్యోగ కార్మికుల హక్కుల జోలికి వెళ్లకుండ కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేసేలా చర్యలు చేపట్టకపోతే వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి పడుతుందని ఆయన హెచ్చరించారు.

## కర్నూలు జిల్లాకలెక్టర్ రంజిత్‌బాష చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్న సుధాకర్‌గౌడ్

- ఎన్టీఆర్ జయంతి రోజున రక్తదానశిబిరం ఏర్పాటుకు కృషి చేసిన మండల తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్...




**వెల్దుర్తి, జూన్14, ప్రభాతవార్త:** ప్రపంచ రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని జిల్లారెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్.కె.జి.గోవిందరెడ్డి అధ్యక్షతన కర్నూలులో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌బాష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి పట్టణానికి చెందిన మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్‌కు జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం,మోమెంటోను అందజేశారు.స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి రోజున సుధాకర్‌గౌడ్ కృషితో రక్తదానశిబిరం ఏర్పాటుచేశారు.ఆయన సేవలను గుర్తించి ఈ అవార్డు ఇవ్వడం జరిగిందని జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ట్రెజరర్ డాక్టర్.రఘునాథరెడ్డి తెలిపారు.

# చేగూవేర పోరాటాల స్ఫూర్తి




**కర్నూలు విద్య, జూన్ 14, ప్రభాతవార్త:** క్యూబా విముక్తి పోరాట యోధుడు ప్రపంచ కమ్యూనిస్టు చేగువేరా ఫ్యాషన్‌కి కాదు పోరాటాల స్ఫూర్తి ప్రధాతని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ లెనిన్ బాబు అన్నారు. చేగువేరా 97వ జయంతి సందర ్భంగా స్థానిక జెండా రాజేశ్వరరావు భవన్ నందు ఆయన చి త్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా లెనిన్ బాబు మాట్లాడుతూ చేగువేరా జూన్ 14, 1928 అర్జెటినా దేశంలో జన్మించి వైద్యవిద్య అభ్యసించడంతో పాటు సామాజిక అంశాలపై స్పందించే గుణం ఫెడల్ క్యాస్ట నాయకత్వంలో క్యూబాలో తిరుగుబాటు జరుగుతున్న నేపథ్యంలో ఫెడల్ క్యాస్ట్రాకు సహచరుడిగా చేరి అక్కడ ప్రభుత్వాన్ని ప్రజల సహకారంతో సాయుధ తిరుగుబాటుచేసి అధికారంలోకి వచ్చారు. కేంద్ర బాద్‌మంత్రిగా బాధ్యతలు చేపట్టిన చేగువేరా అన్ని సంస్థలను జాతీయకరణ చేసి అభివృద్ధి మార్గంలో నడిపించడంలో కీలకపాత్ర పోషించారు. 1959 జూన్ 30న భారతదేశంలో చేగువేరా సందర్శించి అప్పటి ప్రధాని నె హ్రు సమావేశమై క్యూబా భారతదేశ స్నేహాన్ని మరింత పెంపొందించు కున్నారు. మంత్రిపదవికి రాజీనామా చేసి లాటిన్ ఆమెరికా మరో బానిస దేశం అయినటువంటి గోల్వియాలో సాయుధ పోరాటం చేసి ప్రజలకు విముక్తి కలిగించాలనే లక్ష్యంతో క్యూబాలో కేంద్ర మంత్రిగా ఉన్న చేగువేరా రాజీనామా చేసి బోలివయా దేశంలో సాయుధపోరాటం కొనసాగించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ చేగువేరా భౌతికంగా హత్యగావించినానేటికి ప్రపంచ వ్యాప్తంగా ప్రజల హృదయాల్లో నిలిచారంటే ఆయన పోరాట స్ఫూర్తి ఘననీయమైందని వీరులకు మరణం లేదని చేగువేరా ఆశయసాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకురాలు పందు లక్ష్మి, ఝాన్సీ, సురేష్, పురుశోత్తమ్, శివాని తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీ నదిలో స్కీం 1 బావిలో పూడిక తీత



**కోడుమూరు, జూన్ 14, ప్రభాతవార్త :** కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలకు హంద్రీ నది నుంచి అందించే సురక్షిత మంచినీటి స్కీం 1 బావిలో శనివారం సర్పంచ్ భాగ్యరత్న ఆద్వర్యంలో పూడీక తీత పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన వానలకు హంద్రీ నదిలో వచ్చే వరద నీటి వల్ల స్కీం 1 బావిలో భారీగా పూడిక పెరగడంతో తాము ఈ పనులను చేపట్టా మన్నారు. ఈ వానల వల్ల బావిలో దాదాపు పది అడుగుల మేరకు పూడిక పెరగడతో ప్రజలకు అందించే తాగు నీరు కలుషిత మతున్నడంతో ప్రజలకు సురక్షితమైన తాగు నీటిని అందించేందుకు తాము పూడిక తీత పనులను చేపట్టామన్నారు. ఈ పనుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి అజయ్ భాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, వాటర్ సిబ్బంది ఈరన్న, శేఖర్, అంజాద్, మాధవ్ స్వామి, మధు, నాగరాజు, గువ్వల శ్రీను, గుంటెప్ప, మద్దిలేటి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాసాపురం వెంకటేశ్వర, దొర్వి చెంచులక్ష్మీనరసింహసప్వాములకు పూజలు

**రుద్రవరం, జూన్ 14, ప్రభాతవార్త:**




మండలంలోని కొండమాయపల్లె పంచాయతీలోని వెలగలపల్లి పొలిమేరలో వెలసిన వాసాపురం వెంకటేశ్వరస్వామికి, మండలకేంద్రమైన రుద్రవరం అటవీతీరప్రాంతంలో వెలసిన దొర్వి చెంచు లక్ష్మీనరసింహ స్వాములకు శనివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపిశర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామికి ధూప దీప నైవేద్యాలతో ఘనంగా కుంకుమార్చన, పూజలు నిర్వహించారు. కుంకుమార్చనలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి కర్నూలు, కడప, నంద్యాల, ప్రకాశం, జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. పూజా కార్యక్రమాలకు తరలి వచ్చిన భక్తులందరికీ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనవసతిని శిరువెళ్ల మండలం వీరారెడ్డిపల్లె గ్రామానికి చెందిన మందాలశివారెడ్డి భార్య రాధిక, కుమారుడు ముకుందారెడ్డి, కుమార్తె భవ్యలు కల్పించారు. పూజా కార్యక్రమాల్లో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుంది

– జిల్లా టూరిజం అధికారిణి విజయ



**దేవనకొండ, జూన్14, ప్రభాతవార్త;** ప్రతిరోజూ యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని జిల్లా టూరిజం అధికారిణి విజయ పేర్కొన్నారు. శనివారం దేవనకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా దినోత్సవానికి సంబంధించి రిహార్సల్ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాను దినచర్యలో భాగంగా ప్రతిరోజూ చేయాలన్ననరు. యోగాసనాలు చేయడం ద్వారా మంచి ఆరోగ్యం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమణరావు, వైద్యాధికారి విజయ్‌భాస్కర్, ఎంఈఓ తిమ్మారెడ్డి, ఏపీఓ రాజునాయక్, యోగా మాస్టర్ ట్రైనర్లు, ఐకేపీ వెలుగు ఏపీఎం నరసన్న, సిబ్బంది, జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



**చాగలమర్రి, జూన్ 14, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటరని మండల ప్రత్యేక అధికారి, బిసి వెల్ఫేర్ అధికారి జగ్గయ్య , మండల పరిషత్ అధికారి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శనివారం అన్ని గ్రామాల సచివాలయ కేంద్రాల వద్ద యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు మండలంలోని అన్ని గ్రామసచివాలయాలందు యోగ డెమో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చాగలమర్రి పట్టణంలోని మూడవ సచివాలయం నందు జగ్గయ్య, రాజేంద్రప్రసాద్ ఆధ ్వర్యంలో డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు విజయకుమార్, మండల ఇంజనీరు కొండారెడ్డి, మాస్టర్ ట్రైనర్ తేజస్విని, విష్ణుప్రియ, ఉపాధిహామీ ఎపిఓ కాశీంసాహెబ్, మండల కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, సచివాలయసిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, ఆశవర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం

–సిఐటియు నాయకులు




**నంద్యాల, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా 13వేల మంది ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు నాయకులు హెచ్చరించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ (సిఐటియు)ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు కె.మహమ్మద్‌గౌస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్‌లు మాట్లాడుతూ రాష్ట్రమంత్రి నారాయణకు సమ్మెనోటీసు అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు. ఈనెల 20 తర్వాత సమ్మెలోకి వెళితే ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇందులో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి సంజీవనగర్, శ్రీనివాససెంటర్, కల్పనా సెంటర్ మీదుగా గాంధీచౌక్ వరకు సుమారు 250మందికిపైగా ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయకార్యదర్శి బాలదుర్గప్ప, జిల్లానాయకులు భాస్కరాచారి, సీనియర్ నాయకులు కృష్ణయ్య, రామక్రిష్ణ, ఆదాము, మురళి, రాజశేఖర్, సతీష్, సిద్దయ్య, బీబీలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు మాట నిలబెట్టు కున్నారు



**గోనెగండ్ల, జూన్, 14, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నాడని టీడీపీ నాయకులు నజీర్‌సాహెబ్, తిరుపతయ్యానాయుడు రమేష్‌నాయుడు, నూరఅహ్మద్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలో విద్యార్థులు తల్లులు, టీడీపీ నాయకులు సీఎం చంద్రబాబు నాయుడి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌లు ఇచ్చిన మాటప్రకారం ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతూ ఉంటే అంతమందికి తల్లివందనం పథకం ద్వార రూ.13వేలు అందిస్తామని హామీచ్చారు. ఆ మాట పిల్లల తల్ల్లుల అకౌంట్‌లోకి రూ.13వేలు జమ చేసి మాట నిలబెట్టు కున్నాడని వారు తెలిపారు. పిల్లల తల్లులు మాట్లాడుతూ గతంలో పిల్లలకు చదివించుకోవడం ఇబ్బంది గా ఉండేది. ఇక ఆ ఇబ్బంది తీరందన్నారు. ఇక మా ఇండ్లలో ఉన్న ప్రతి పిల్లలను చదివిస్తామని తల్లులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ రంగముని, శ్రీధర్‌నాయుడు, ఫకృద్దిన్, చిన్ననేలటూరు నాగన్న, సత్య, పిల్లల తల్ల్లులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో అంతర్జాతీయ యోగాదినోత్సవం రిహార్సల్స్



**రుద్రవరం, జూన్ 14, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన రుద్రవరంలో శనివారం ఉదయం 8గంటల నుంచి 9గంటలవరకు అంతర్జాతీయ యోగాదినోత ్సవాన్ని పురస్కరించు కుని రిహార ్సల్స్ చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్, ఉద్యానవన అధికారి యు.నాగరాజు ఆధ్వర్యంలో యోగామాస్టర్ ట్రైనర్ నీరజ యోగాకు సంబంధించిన వివిధరకాల ఆసనాలు చేస్తూ ఆసనాలను ఏ విధంగా చేయాలో నేర్పిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాగ్యలక్ష్మి, మండలపరిషత్ సిబ్బంది, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలపరిధిలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద యోగాంధ్ర దినోత్సవ కార్యక్రమాలను ఆయా శాఖలకు చెందిన అధికారులు, సిబ ్బంది నిర్వహించారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



**కొత్తపల్లె, జూన్ 14, ప్రభాతవార్త:** యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు ప్రశాంత జీవన శైలి సొంతమవుతుందని తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడిఓ మేరిలు అన్నారు. శనివారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు వివిధ రకాల యోగసానాలు వేయించారు. యోగా జీవితంలో ఒక భాగం కావాలన్నారు. యోగాను ప్రతిరోజు చేయడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లె గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి

– ఈఓపీఆర్‌డీ మల్లికార్జున పిలుపు



**హాలహర్వి, జూన్14, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా చేయాలని ఈఓపీఆర్‌డీ మల్లికార్జున అన్నారు. శనివారం మండలంలోని గూళ్యం, బాపురం, సిద్ధాపురం తదితర గ్రామాల్లో యోగా పరిషత్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలతో యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం చేయాలని సూచించారు. అలా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శులు నిరంజన్‌కుమార్, మంజునాథ్ తదితరు పాల్గొన్నారు.

## సంగమేశ్వరుడిని దర్శించుకున్న ఆత్మకూరు ఆర్డీఓ

**కొత్తపల్లె, జూన్ 14, ప్రభాతవార్త:**



సప్తనదుల సంగమేశ్వరాన్ని శనివారం ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ అధికారి నాగజ్యోతి సందర్శించారు. ఆమెకు ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ, సాంప్రదాయానుసారంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలోని వేపదారు శివలింగానికి కృష్ణాజలాలతో అభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, బిల్వార్చన, మంగళహారతి వంటి విశేష పూజలు చేసుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం లోని పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అనంతరం కృష్ణానది ప్రవాహన్ని తీరప్రాంతాన్ని పరిశీలించారు.

## యోగాతో శారీరక ఆరోగ్య సముతుల్యానికి మార్గం



**వెలుగోడు, జూన్ 14, ప్రభాతవార్త:** యోగా దినోత ్సవం పురష్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు శనివారం 4వ సచివాలయంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలో అపాస్ భవనంలో యువ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల ప్రసిడెంట్ అబ్దుల్ కలాం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అమీర్ అ ంజా, సర్పంచ్ వేల్పుల జయపాల్, వెలుగోడు మండల క్లస్టర్ ఇంచార్జ్జి ఖలీల్ ఖాన్, వెలుగోడు మండల తహశీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎంపీడిఓ మధుసూధన్‌రెడ్డి, ఎంఈఓ బ్రహ్మం నాయక్, గ్రామ అధికారులు మరియు ప్రజలు సచివాయ సిబ్బంది పాల్గొన్నారు.

